# NSS & NCC - BLOOD DONATION DEC (2021 - 2022)

## సిటీ కాలేజీ విద్యార్థుల రక్తదానం



రక్తదానం చేస్తున్న విద్యార్థి

చార్మినార్, డిసెంబర్ 23 : రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ప్రభుత్వ సిటీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బాలభాస్కర్ తెలిపారు. గురువారం సిటీ కాలేజీలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ప్రిన్సిపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చికిత్స పొందుతున్న రోగులకు అవరసమైన రక్తాన్ని అందించి వారి ప్రాణాలను కాపాడేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రెడ్‌హిల్స్‌లోని ఎంఎన్‌జే కాన్సర్ దవాఖాన రోగుల కోసం సిటీ కాలేజీకి 50 విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చారని అధ్యాపకులు పావని తెలిపారు.




# సిటీ కళాశాలలో రక్తదాన శిబిరం

**దిశ, చార్మినార్:** ప్రభుత్వ సిటీ కళాశాలో ఎన్ఎస్ఎస్‌యూనిట్ సహకారంతో ఎంఎన్‌జే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్అంకాలజీ రీజనల్ సెంటర్ఆధ్వర్యంలో శుక్రవారం రక్తదాన శిబిరాన్ని నిర్వాహించారు. ఈ కార్యక్రమానికి సిటీకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బాలభాస్కర్, కార్యక్రమ కన్వీనర్జయకాగడ హాజరై ప్రారంభించారు. క్యాన్సర్‌రోగుల సహాయార్థం నిర్వహించిన రక్తదాన శిబిరంలో 50 మంది విద్యార్థులు రక్తదానం చేశారు.